కోటి గాయాల మౌనం

# తెలం'గానం'



వెలపాటి రామరెడ్డి

కోటి గాయాల మౌనం

# తెలం‘గానం’



## వెలపాటి రామరెడ్డి

KOTI GAAYAALA MOUNAM

**TELAN GANAM**

*(Te ugu)*

**Velapati Rama Reddy**

Sept. 2011

© : Author

Copies : 500

Price : **Rs. 35/-**

*r C es*

- **Velapati Rama Reddy**
  Retired Lecturer
  2-7-1166, Kanakadurga Colony,
  Hanumakonda - 506 370.
  Ph: 0870-2457546 Cell: Cell: 9885921444
- **All Leading Book Stalls**

*r nted at*

Sahithi Printers
Bus Stand Road, Hanumakonda.
: 0870 - 2567788

# అంకితం

స్వరాష్ట్ర సాధనోద్యమంలో
అసువులు బాసిన అమరవీరులకు
అశ్రునయనాలతో....

**'మీ బలిదానం
మాకొక ఆజ్ఞాపత్రం'**

## -: విషయసూచిక :-


| | | |
|---|---|---|
| 1. | బందగి రక్తం చిందిన క్షేత్రం | 1 |
| 2. | నా తెలంగాణ | 2 |
| 3. | తెలుగుజాతి మాగాణా ! | 5 |
| 4. | మా మంచి నైజాం ! | 6 |
| 5. | డిసెంబర్ 9 | 7 |
| 6. | సెప్టెంబర్ స్ఫూర్తి | 8 |
| 7. | మొక్క | 11 |
| 8. | పుట్టిన నేల పుష్టిని చూపును | 12 |
| 9. | స్వాభిమానమే సారం యిక్కడ | 13 |
| 10. | ప్రకృతి | 14 |
| 11. | నీ వెక్కడ? నే లెక్కడ? | 15 |
| 12. | మరణం మనిషికి శాపం | 18 |
| 13. | మరణం మనిషికి వరం | 19 |
| 14. | భారత ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం | 20 |
| 15. | 2008 జూన్ 24 రాత్రి | 26 |
| 16. | వే.న.రె. యాదిలో | 27 |
| 17. | 'హర్షాంతి'కి అశ్రునివాళి | 28 |
| 18. | జోహార్ జోహార్ బుర్రా రాములు! | 29 |
| 19. | స్నేహతరువు | 30 |
| 20. | ఉద్యోగానంతర ప్రయాస | 31 |
| 21. | కవితల గురించి | 32 |
| 22. | జయం! హజారే జయం!! | 33 |
| 23. | కోర్టుపై బాంబు | 34 |
| 24. | చలో... చలో... | 35 |
| 25. | సమ్మెకు సైరన్ | 36 |

# హృదయావిష్కారం

మిత్రులు వెలపాటి రామరెడ్డి స్వభావరీత్యా వీర తెలంగాణావాది. ఒక వరిష్ఠ పౌరునిగా తెలంగాణా విలీనం తర్వాత జరిగిన అన్నిరకాల ఆంధ్రావాళ్ళ కుట్రలను, కుతంత్రాలను, దోపిడీని, దౌర్జన్యాలను, మోసాలను గమనిస్తూ, చూస్తూ, మౌనంగా క్షోభిస్తూ ఒక అగ్నిపర్వతంవలె లోలోపల మరిగిపోతున్న ప్రత్యక్షసాక్షి. ఆయనకు తెలంగాణ పూర్వ, ఉత్తర కాలాల గురించి పూర్తి అవగాన ఉంది. అందుకే బయటివాళ్ళచేత, అంతకంటె ఎక్కువ ఇంటి దొంగల చేత వంచన చేయబడ్డ ఈ తెలంగాణ నేలమీద ఆయనకు ఎనలేని మక్కువ..ప్రేమ...అభిమానం...గౌరవం. అందుకే మావంటి మిత్రులం ఆయనను **'తెలంగాణ రామరెడ్డి'** అని పిలుస్తం. తెలంగాణ మీద ప్రేమతో రామరెడ్డి ఇదివరకు– అంటే 2004లో 'తెలంగాణ కావ్యం', 2007లో 'వీర తెలంగాణ', 2011లో 'తెలంగాణ నడుస్తున్న చరిత్ర', మళ్ళీ ఈ 2011లోనే 'కోటి గాయాల మౌనం: **తెలం'గానం'** – ఈ పుస్తకం తెచ్చారు.

దాదాపు ఆరువందల పైచిలుకు తెలంగాణ యువకులు 'తెలంగాణా ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమం'లో ప్రాణత్యాగాలు చేసిన నేపథ్యంలో ఈరోజు తెలంగాణా అంతా మండుతున్న అగ్నిగోళమై జ్వలిస్తున్న కీలక ఘట్టంలో రామరెడ్డి ఈ పుస్తకాన్ని తేవడం ఉద్యమ యజ్ఞంలో మరో సమిధను చేర్చడమే. కవిగా, తెలంగాణా పౌరునిగా రామరెడ్డి ఈ సాహిత్యసేవ ద్వారా ఈ నేల ఋణాన్ని తీర్చుకున్నారు. ఒక సార్థకతను సాధించారు.

ఈ 'కోటి గాయాల మౌనం: **తెలం'గానం'** పుస్తకాన్ని రామరెడ్డి **'స్వరాష్ట్ర సాధనోద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు అశ్రునయనాలతో'** అంకితమిచ్చారు. అశ్రువులు ఊర్కే రావు. మనిషి కన్నీరుగా మారాలంటే ద్రవించాలి.

**ద్రవించే కవి రామరెడ్డి.**

అంటాడు **'మీ బలిదానం మాకొక ఆజ్ఞాపత్రం'** అని.

ఇది గుండెను రగిలించే మాట. అగ్నిమొలక.

రామరెడ్డి గార్కి అభినందనలు.

**–ప్రొఫెసర్ రామా చంద్రమౌళి**

---

నా హృదయాన్ని పట్టి బయటకు చూపిన ప్రొ. రామా చంద్రమౌళి గార్కి కృతజ్ఞతలు

**– గ్రంథ కర్త**

# నా మాట

తెలంగాణ భగ్గు మంటున్నది. ఉవ్వెత్తున లేచే లావా ఎగసి ఎగసి పడుతున్నది. ఇది జనాగ్రహం. సకల జనుల ధర్మాగ్రహం. అర్ధ శతాబ్దం పైగా సీమాంధ్ర ప్రభువులు తమకు చేస్తున్న అన్యాయాలకు, అక్రమాలకు, దుర్మార్గాలకు, దుర్నీతులకు చరమగీతం పాడే సందర్భం ఇది. ఒప్పందాలకు, పప్పన్నాలకు, ఊరడింపులకు, ఊకదంపుడులకు, హామీలకు, అందలాలకు కాలం చెల్లిపోయిన సమయం. అందుకే విద్యార్థులు, ఉద్యోగస్థులు, ఉద్యోగార్థులు, ఉన్నతోద్యోగులు, శ్రామికులు, కార్మికులు, డాక్టర్లు, లాయర్లు, డ్రైవర్లు, కండక్టర్లు, టీచర్లు, పట్నాల్లో పల్లెల్లో పనిచేసే శ్రమజీవులు– ఇలా ఒకరేమిటి–ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలన్నింటిల్లో గల సర్వులు, సకల జనులు, చిన్న, పెద్ద అని తేడా లేకుండా – అందరు సమ్మెలో పాల్గొంటున్నారు. ఇది చెరలో నున్న కన్నతల్లి ఆర్తనాదానికి, ఆత్మఘోషకు అనివార్య స్పందన. తమ ఆత్మ ప్రబోధానికి ఆచరణ. ఆత్మ గౌరవానికి ఆరాటం. అలుపెరగని పోరాటం.

ఈ తెగింపుకు, బిగింపుకు 1948లో మనం జరిపిన విప్లవానుభవం ఒక భూమిక, ఒక ఆలంబనం. అందువల్లనే, నా ఈ చిరుపుస్తకం-**బందగీ** వంటి అమరు లిచ్చిన సమరోత్సాహంతో ఆరంభమై, సకల జనుల **సమ్మెకై** ఇచ్చే సైరన్‌తో ముగుస్తుంది.

ఈ రచనలన్ని ఒకే ఉదుటున వ్రాసినవి కావు. వివిధ సందర్భాలకు, సమయాలకు స్పందనలు. అట్లే ఒకే శీర్షికకు చెందినవి కావు. కాని వాటి అంతస్సూత్రం మాత్రం ఒకటే– అవని మాతను దోపిడినుండి దుర్మార్గాల నుండి రక్షించడం. వీటిలో కొన్ని కొన్ని వివిధ పత్రికల్లో వివిధ శీర్షికల కింద ప్రచురింపబడినవి. వాటిని సందర్భానుసారంగా కొద్ది కొద్ది మార్పులతో ఇందులో చేర్చడం జరిగింది. వాటిని ప్రచురించిన పత్రికాధిపతులకు కృతజ్ఞతలు.

సీమాంధ్ర నాయకుల వల్ల తెలంగాణకు జరిగిన మోసాలను మళ్ళీ మళ్ళీ పూసగ్రుచ్చి వ్రాయలేదు. అది చర్విత చరణం. వాటిని సాధారణీకరించడం జరిగింది.

ఎప్పటిలాగే నా సాహితీ కృషికి ప్రోత్సాహాన్ని ఇస్తూ సమయోచితమైన సలహాలు, సాహితీ పరమైన సూచనలు ఇచ్చిన డా॥ అంపశయ్య నవీన్, అష్టావధాని డా॥ ఇందారపు కిషన్‌రావు, డా॥ వెన్నవరం వీరారెడ్డి, డా॥ గిరిజా మనోహర్ బాబు,

శ్రీ బాసిరి సాంబశివరావు గార్లకు, వరంగల్ లోని వివిధ సాహితీ సంస్థలకు, వాటి సభ్యులైన పండితులకు, కవి వరేణ్యులకు, సాహితీ పిపాస గలవారికి, తదితర మిత్రులకు నా సాహితీ అభివందనాలు.

ఇసుర్రాయి లాగా ఎప్పుడు ఇసురుతు ఉండే నా కార్యకలాపాలను ఓర్మితో సహించి నాకు సహకరించిన నా ధర్మపత్ని యశోదను ప్రస్తావించకుండా ఉండలేను. ఆమెకు భగవంతుడు ఆయురారోగ్య ఆనందాలు కలగజేయు గాక అని ప్రార్థిస్తున్నాను.

నేను ఎప్పుడూ ప్రస్తావిస్తున్న విషయాన్నే మళ్లీ ప్రస్తావిస్తున్నాను. ఈ రచన ఎవరికి వ్యతిరేకంగా వ్రాసింది కాదు. పీడితుల పక్షాన ఉన్న పీడితుని మనోవేదన. పీడితులు ఎక్కడున్న వారి పక్షాన ఇచ్చే పొలిమేర లెరుగని పొలికేక–చిన్నది.

**"ముగింపకుడి విప్లవమని, మిగిలిన పని మీ వంతని.**
**అంతిమ విజయం మనదని, అమరు వీరులైనోరి"**
**తరపున**

హనుమకొండ — **వెలపాటి రామరెడ్డి**
17 సెప్టెంబరు 2011 — గ్రంథ కర్త

# ప్రార్థన

వందనం వందనం
వందనం తెలగాణ !
కోటి గాయాల వీ
ణా పాణి! తెలగాణ !

సిరు లిచ్చు నాతల్లి
తెలగాణ నాతల్లి !
నిను గీయు నా కలం
నిను పాడు నా గళం !

నాకు నీపై నున్న
భక్తియే నా బలం !
నాకు నీ వాత్సల్య
మే గొప్ప ప్రోద్బలం!

ఒకనాడు నీ చనుల
నుబికి పారే పాలు
నీకన్న బిడ్డలకు
చేరనీయరు నేడు !

ఒకనాడు నీ కంఠ
హారమౌ తరు లతల్ !
ప్రక్క దొంగలు మాకు
చిక్కనీయరు నేడు !

రత్నగర్భా ! ప్రక్క
రాకాసి మూకలే !
రాత్రి పగ లనకుండ
దోస్తున్న రీ రోజు !

నీ గుండె కాయ హై
ద్రాబాదు తమ దంద్రు
అసలు నిన్నే మాకు
కాకుండ చేస్తుంద్రు !

ఎన్ననీ చెప్పేను
ఏమనీ చెప్పేను !
నీ రక్షతో నిన్ను
రక్షింతు నీ రోజు !

కలం పట్టిన నన్ను
గళం విప్పిన నన్ను
కరుణించు మా తల్లి
ఘన కీర్తి గల తల్లి

వందనం వందనం
వందనం తెలగాణ!
కోటి గాయాల వీ
ణా పాణి! తెలగాణ!

# బందగి రక్తం చిందిన క్షేత్రం

బందగి రక్తం చిందిన క్షేత్రం
బందూకులకు బెదరని క్షాత్రం !
　　చాకి రేవుకు దొరల నుతికిన
　　చాకలి ఐలవ సమర క్షేత్రం !!
తుపాకి గుండుకు గుండెలొడ్డిన
దొడ్డి కొమురయ ధర్మక్షేత్రం !
　　రాచ కిరీటం రాల్చి నేలకు
　　రాణకెక్కిన రైతుల రాజ్యం !!
ఉద్యమాలకు ఊపిరులూదే
స్వేచ్ఛా జీవుల జన్మస్థానం !!
　　పోరాటాలకు పురుడు పోసిన
　　స్వాభిమానపు సస్యక్షేత్రం !!
పరిగె పిట్టలు వరిపై వాలితే
ఒడిసెల గుండ్లు దడ పుట్టించవ ?
　　మిడుతల దండ్లు మేర దాటితే
　　బడితె, పూజకై స్వాగతించదా?
భూములు మింగే బకాసురులకు
భీములు వడ్డన చేయకుందురా?
　　నీటి దొంగలు లూటికి వస్తె
　　లాఠీ లేవక ఊరుకుందునా ?
నోట్లో బుక్కను ఏట్లో కలిపితే
ఎల్లలు దాటి తరిమికొట్టరా ?
　　'కావు' 'కావు'మని 'ఊరికె' పెట్టే
　　గావు కేకలను సాగ నిస్తరా ?
పోరుగడ్డ యిది, తెలంగాణమిది !
ధర్మాగ్రహపు కర్మ క్షేత్రమిది !!

బతుకమ్మ : 24 జులై 2011

## నా తెలంగాణ

నా తెలంగాణను
కన్నావురా బాల!
నా తెలంగాణ కత
విన్నావురా బాల!!

పోరాట పటిమకు
పురిటిల్లు నా నేల
ధిక్కార గళమెత్తు
ధైర్య శాలుర నేల !!

ఉద్యమ భావాల
కూపి రూదే నేల!
స్వేచ్ఛేచ్ఛకే జన్మ
స్థానమ్ము నా నేల!!

బాల నాగమ బంధ
నాలు త్రెంచిన నేల !
సోమనాద్రి రాజ
భక్తి పొంగిన నేల!!

సమ్మక్క సారక్క
సమరాంగణపు హేల!
పాపన్న గోల్కొండ
పీఠమెక్కిన నేల!!

కొమురం భీమన్న
గుదుప లేపిన నేల!
దొడ్డి కొమురయ లేచి
దుడ్డు లేపిన నేల!!

చాకలి అయిలవ్వ
రోక లెత్తిన నేల!
తొడగొట్టి దొరలను
తరిమివేసిన నేల!!

సురవరం కవులను
నిదుర లేపిన నేల !
షోయబుల్లాఖాను
స్మృతిని మరువని నేల!!

నైజాము రాజును
మాజి చేసిన నేల!
నాజీల రాజ్యాన్ని
నలిపి వేసిన నేల!!

ఎల్ల దక్షిణాది
నేలిన నా నేల!
కాకతీయుల కదన
రంగమ్ము నా నేల!!

గోదావరి కొంగు
బంగారు నా నేల!
కృష్ణమ్మ ఒడిలోన
కేరింతల హేల!!

బాల ఘాట్ శిఖరాల
పారాడు నా నేల!
కందికల్ గుట్టల
అందుకొన్న నేల!!

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1500**

* * *

Read other books of Velpati Rama Reddy @

http://kinige.com/kbrowse.php?via=author&name=Velapati+Rama+Reddy&id=547